


# పాల్వంచలో బీజేపీ శ్రేణుల సంబరాలు

కొత్తగూడెం, జూన్04(కెరటం ప్రతినిధి)

లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ పార్టీ భారీ విజయం సాధించినందుకు పాల్వంచలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దమ్మపేట సెంటర్ అంబేద్కర్ సెంటర్ మార్కెట్ బస్ స్టాండ్ మీదుగా ర్యాలీ నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు కె.వి. రంగాకిరణ్ హాజరైనారు. పాల్వంచ ప్రతి సెంటర్‌లో బాణ సంచ కాల్చినారు. అనంతరం పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతు బీజేపీ పార్టీ నరేంద్ర మోడీకి మద్దుతు తెలిపిన ప్రజాలందరికి కృతజ్ఞతలు తెలిపినారు. విశ్వ గురువుగా భారత్‌ను నిలిపిన మోడీ నాయకత్వాన్ని ప్రజలు కోరుకున్నారు. దేశ రక్షణ అభివృద్ధి సంక్షేమం అందిస్తున్న మోడీ ప్రభుత్వం మూడోవ సారి రావడం చాల సంతోషం అని దేశ ప్రజలు నిజాయితీ పరుడైన ప్రజా సేవకే



తన జీవితం అంకితం చేసిన మోడీ నాయకత్వంలో అయితేనే దేశం భద్రంగా ఉంటుందని ప్రపంచంలోనే అగ్ర దేశంగా నిలుస్తుందని నమ్మి మరొకరు ప్రజలు బీజేపీ పార్టీ కి ఓటు వేసినారు అని అన్నారు ఈ కార్యక్రమం లో ఆకుల నాగేశ్వరావు, బైరి నిర్మల, శ్రీధర్, నాగేశ్వరావు, వంశీ, ప్రశాంత్, లక్ష్మణ్ ,కిట్టు, కమురుద్దీన్, ఖయూమ్ తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి ఉద్యమాలతోనే మహిళలకు రక్షణ

- మహిళా చట్టాల అమలులో పాలకులు విఫలం
- మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి
- కొత్తగూడెంలో ఘనంగా మహిళా సమాఖ్య ఆవిర్భావ వేడుకలు




కొత్తగూడెం, జూన్04(కెరటం ప్రతినిధి)

సమిష్టి ఉద్యమాలతోనే మహిళలకు, మహిళా చట్టాలు, హక్కులకు పరిరక్షణ అని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి అన్నారు. సిపిఐ అనుబంధ భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ డబ్ల్యూ) 70వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళ




వారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్లో ఉత్సవాలు జరిపారు. తొలుత సమాఖ్య జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సదస్సులో లక్ష్మి కుమారి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో మొట్టమొదటిగా పురుడుపోసుకున్న మహిళా సమాఖ్య నాటి నుంచి నేటి వరకు అలుపెరగని పోరాడం చేస్తోందన్నారు. మహిళా హక్కుల పరిరక్షణ, చట్టాల అమలుకోసం అనేక ఉద్యమాలు చేపట్టిన చరిత్ర ఉందని, మహిళలాకు ఎక్కడ అన్యాయం జరిగినా స్పందిస్తూ న్యాయం జరిగే వారు బాదిత మహిళలకు అండగా నిలుస్తోం దన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు, అసమానతలను అరికట్ట డంలో ప్రభుత్వం విఫలమయ్యాయన్నారు. రోజురోజుకు మహిళలపూ దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నా వీటిని అరికట్టేందుకు ఉన్న చట్టాలను ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. బ్రూణ హత్యలు, ఆడపిల్లల అమ్మకాలు, హింస, వివక్షత వంటి దుశ్చర్యలను అరికట్టేందుకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమాజంలోస్త్రీకి సంపూర్ణ గౌరవం దక్కినపుడు, చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని లేని పక్షంలో మహిళల ఆగ్రహాన్ని చవిచూడకతప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సమాఖ్య నాయకురాల్ళు మామిడాల ధనలక్ష్మి, కరిష రత్నకుమారి, మంద నిర్మల, మేదిని లక్ష్మి, దార్ల లక్ష్మి, ఎస్ కె. షాహీన్, పుట్టి భాగ్యలక్ష్మి, ఎం.అనసూర్య, ఎం.విజయలక్ష్మి, ఎస్ కె. షమీమ్, కె.నాగమణి, బి.శాంతి, ప్రమీళ, సమ్మక్క, నిర్మల తదితరులు పాల్గొన్నారు.



## బ్యాడ్మింటన్ పోటీల్లో కార్తీక్ ప్రతిభ

### అత్యుత్తమ ప్రదర్శనతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

కొత్తగూడెం, జూన్04(కెరటం ప్రతినిధి)

తెలంగాణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ -2024, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ(బిఏటి) వారు జిల్లా స్థాయి లో బ్యాడ్మింటన్ పోటీలు రాష్ట్ర స్థాయి సెలెక్షన్స్ స్థానిక కేటిపిఎస్ ఇండోర్ స్టేడియం టిఆర్ఎసి క్లబ్‌లో గత రెండు రోజులుగా అండర్ 11 నుండి మెన్స్ అండ్ ఉమెన్స్ విభాగాలలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో అండర్-11 నుండి ఇసనపల్లి నాగరాజు కుమారుడు ఇసనపల్లి కార్తీక్ అత్యుత్తమ ప్రదర్శన కనపరిచాడు. సింగిల్స్‌లో ప్రథమ బహుమతి, డబుల్స్‌లో ప్రథమ బహుమతితో పాటు షీల్డ్ అందించారు. రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది. కార్తీక్ ఆడిన తీరు అద్భుతం అని అక్కడ న్యాయ నిర్ణేతలు ప్రశాంసించారు.





## ఐఎన్టీయూసీ నాయకులు సంబరాలు

కొత్తగూడెం, జూన్04(కెరటం ప్రతినిధి)

గత మే నెలలోజరిగిన పార్లమెంట్ ఎలక్షన్ లో మిత్రపక్షాలు సిపిఐ, సిపిఎం, టీజేఎస్ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి రికార్డ్ స్థాయిలో భారీ మెజార్టీతో ఉమ్మడి ఖమ్మం జిల్లా లోక్‌సభ స్థానాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రుద్రంపూర్ సి.ఆర్,క్లబ్ ఆవరణలో కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్టియుసి, కాంగ్రెస్ నాయకులతో బాణసంచాలు కాల్చి స్వీట్స్ తినిపించుకుంటు సంబరాలు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డికి ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గౌస్,ట్రెజరర్ భీముడు,ఫిట్ కార్యదర్శిలు, గోపు కుమార్ స్వామి, చిలక రాజయ్య, ఎండి సత్తార్ పాష,ఈ.మోహన్ రెడ్డి, కే.నటరాజ్, బ్రాంచ్ కార్యదర్శులు,విప్లవ రెడ్డి, గోల్కొండ నవీన్,ఆర్గనైజింగ్ సెక్రటరీ సకినాల సమ్మయ్య, కలవాల శ్రీనివాస్, పోశం శ్రీనివాస్, రామారావు,అసిస్టెంట్ కార్యదర్శి చందులాల్, రమేష్(గని), కొప్పుల కుమార్, భాను కమల్, లెనిన్ బాబు, ప్రభాకర్, సమ్మిరెడ్డి, ట్రెజరర్స్, నరసింహారావు, బాబుద్దిన్,జివిఎల్ శ్రీనివాస్, టిఆర్ఎస్ రాజు, పీఎస్ఆర్ రెడ్డి, పరశురాం, రాజయ్య, అస్గర్ అలీ, శ్రీనివాస్, శ్రీహరి,కాంపల్లి శ్రీనివాస్, ప్రేమ్ మంతెన నరసింహారావు, ఉమేష్,శ్యాం కుమార్, బి. కొమరయ్య, టి.వెంకటేశ్వర్లు, రంగినేని, దశరథ్,అమర్ లాల్, మోహన్లాల్, ఎస్.మోహన్ రావు, నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

